క్లుప్తంగా

మార్కండేయ ఉత్సవాలకు ఆహ్వానం



ఆహ్వాన పత్రిక అందిస్తున్న పద్మశాలి యువజన సంఘం నాయకులు

దుబ్బాకటౌన్: దుబ్బాక పట్టణంలో ఈ నెల 24న జరగనున్న మార్కండేయ జయంతి ఉత్సవాలకు రావాలని పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఉత్సవాలకు ఎమ్మెల్యే రఘునందన్‌రావు రూ.50వేల విరాళం అందించారు. కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు కారంపురి రాజు, వెంకటేష్ , కల్యాణ్, శ్రీకాంత్, భాస్కర్, బీజేపీ నాయకులు తదితరులు ఉన్నారు.

గ్రంథాలయ డైరెక్టర్‌కు పరామర్శ

మిరుదొడ్డి(దుబ్బాక): కంటి సమస్యతో బాధపడుతున్న తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు, సిద్దిపేట గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ బోయ శ్రీనివాస్‌ను బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలోని ఆయన స్వగృహంలో గురువారం పరామర్శించారు. ఆరోగ్య వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఎంపీ వెంట జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు ఎర్మని దుబ్బరాజం, చిట్టాపూర్ ఎనగుర్తి సర్పంచ్‌లు రాజు, శంకర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి, నాయకులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

దుబ్బాకటౌన్: దుబ్బాక మున్సిపాలిటీలో అనారోగ్యంతో ఆస్పత్రిల్లో చికిత్సలు పొందిన బాధిత కుటుంబాలకు మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి సహకారంతో రూ.8.5లక్షల చెక్కులు మంజూరు అయ్యాయని మున్సిపల్ చైర్‌పర్సన్ వనితా భూంరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 14వ వార్డుకు చెందిన గన్ని సుధాకర్‌రెడ్డికి రూ.28 వేల చెక్కును కౌన్సిలర్ ఆసయాదగిరి ఆధ్వర్యంలో అందించారు. కార్యక్రమంలో కమిషనర్ గణేష్‌రెడ్డి, నాయకులు రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి ప్రతిభ పరీక్షలకు విద్యార్థులు



హైదరాబాద్‌కు వెళ్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): తెలంగాణ రాష్ట్ర సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాంఘిక శాస్త్ర ప్రతిభ పరీక్షలకు జిల్లా నుంచి అర్హత సాధించిన 13 మంది విద్యార్థులు గురువారం హైదరాబాద్‌కు వెళ్లారు. హైదరాబాద్‌లో నిర్వహించే ప్రతిభ పరీక్షల్లో రాణించిన విద్యార్థులు త్వరలో జరిగే జాతీయ స్థాయి ప్రతిభ పోటీల్లో పాల్గొననున్నట్లు సాంఘిక శాస్త్ర ఫోరం సభ్యులు తెలిపారు. హైదరాబాద్‌కు విద్యార్థులతో పాటుగా జిల్లా సాంఘిక శాస్త్ర ఫోరం అధ్యక్షులు పూర్ణచందర్, కార్యదర్శులు వేణుమాధవ్, లక్ష్మారెడ్డి తదితరులు వెళ్లారు.

బస్సును పునరుద్ధరించాలి

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని కడవేర్గు, పోతిరెడ్డిపల్లి, నాగపురి మీదుగా యాదగిరిగుట్టకు వెళ్లే బస్సును పునరుద్ధరించాలని కోరుతూ గురువారం డీఎంకు సీపీఎం మండల కమిటీ సభ్యుడు కత్తుల భాస్కర్‌రెడ్డి వినతి పత్రం అందజేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిద్దిపేట నుంచి కొమురవెల్లి, రాంసాగర్, కడవేర్గు, పోతిరెడ్డిపల్లి, నాగపురి మీదుగా యాదగిరిగుట్టకు వెళ్లే బస్సు ఐదు రోజులుగా రావడం లేదనా, బస్సును పునరుద్ధరించాలని వినతి పత్రం అందించినట్లు తెలిపాడు. ఆయన వెంట శ్రీనివాస్‌రెడ్డి ఉన్నాడు.

వైభవంగా పీఠాధిపతి జన్మదిన వేడుకలు



మందులను అందజేస్తున్న దృశ్యం

కొండపాక(గజ్వేల్): మండలంలోని మర్పడ్గలో గల విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో క్షేత్రం నిర్వాహకులు చెప్పెల హరినాథశర్మ ఆధ్వర్యంలో గురువారం తూర్పు గోదావరి జిల్లా విజయదుర్గా పీఠాధిపతులు వేదురుపాకగాడ్ జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆయూష్ విభాగం ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్య శిబిరాన్ని రాష్ట్ర ఆయూష్ విభాగం రిజినల్ డైరెక్టర్ రవినాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రవినాయక్ మాట్లాడుతూ.. సనాతన ధర్మ పరిరక్షణతో పాటు జనజీవన వేదమైన ఆయుర్వేదాన్ని జన్మదినం సందర్భంగా ప్రోత్సహించడం గొప్ప విషయమన్నారు.

ఆరోగ్య తెలంగాణే లక్ష్యం

- జిల్లా వ్యాప్తంగా కంటి వెలుగు శిబిరాలను ప్రారంభించిన అధికారులు,ప్రజాప్రతినిధులు
- మందులు, అద్దాలు పంపిణీ



జగదేవ్‌పూర్(గజ్వేల్): శిబిరాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

జగదేవ్‌పూర్(గజ్వేల్): కంటి వెలుగు ఒక మహోత్తర కార్యక్రమమని, ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అంగడికిష్టాపూర్ గ్రామంలో రెండో విడత కంటివెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని అంధత్వ నిర్మూలన కోసం కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో 45 బృందాలు పనిచేస్తున్నాయని, 10 బృందాలు పట్టణ ప్రాంతాల్లో షెడ్యూల్ ప్రకారం కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అద్దాలను, వైద్య సేవలను అందిస్తామని చెప్పారు. రోజుకు ఒక క్యాంపులో వంద నుంచి 150 వరకు కంటి పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీరాములుగౌడ్, గడా అధికారి ముత్యంరెడ్డి, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి కాశీనాథ్, కంటి వెలుగు రాష్ట్ర పరిశీలకులు శ్రీదేవి, ఎంపీపీ పాండుగౌడ్, జెడ్పీటీసీ మంగమ్మరాంచంద్రం, ఎంపీపీ ఉపాధ్యక్షుడు బాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షులు కరుణాకర్‌రెడ్డి, ఎంపీటీసీ నరేందర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్, బీసీ సెల్ మండలాధ్యక్షుడు కనకయ్య, ఎంపీడీఓ ప్రవీణ్, వైద్యాధికారులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం విజయవంతం చేద్దామని జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ అన్నారు. గురువారం పట్టణంలోని నర్సాపూర్ శాలివాహన కుమ్మరి సంఘం భవనంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రాజనర్సు, డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ కాశీనాథ్, మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్ చంద్రంలతో కలిసి జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ ప్రారంభించారు.

సిద్దిపేటజోన్: ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు నిర్వహించాలని, రెండో విడత నిర్దేశించిన లక్ష్యం సాధించాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీ పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని 31వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు పరీక్షల శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లు గూర్చి ఆరా తీశారు. ఆయన వెంట జిల్లా వైద్యాధికారి కాశీనాథ్, వైస్ చైర్మన్ కనకరాజు, కౌన్సిలర్లు శ్రీదేవి, లక్ష్మణ్ అధికారులు పాల్గొన్నారు.

కొమురవెల్లి(సిద్దిపేట): మండలంలోని అయినాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ తలారి కీర్తన, సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, వైస్ ఎంపీపీ కాయిత రాజేందర్ రెడ్డితో కలసి ప్రారంభించారు.

దుబ్బాకటౌన్: దుబ్బాక మున్సిపాలిటీ 16వ వార్డులో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితాభూంరెడ్డి, కౌన్సిలర్ దేవుని లలితచంద్రయ్య, కమిషనర్ గణేష్ రెడ్డిలు ప్రారంభించారు.

గజ్వేల్: తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన గొప్ప పథకాల్లో కంటి వెలుగు కూడా గొప్పదని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ(టీఎస్‌ఎఫ్‌డీసీ) చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు అన్నారు. గురువారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాకలి ఐలమ్మ భవనంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, గజ్వేల్ మండలం అక్కారం గ్రామంలో ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు కంటి వెలుగు శిబిరాలను ప్రారంభించారు. కార్యక్రమాల్లో గడా ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డి, గజ్వేల్ ఆర్డీఓ విజయేందర్‌రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ విద్యాధర్ తదితరులు పాల్గొన్నారు.

తొగుట(దుబ్బాక): స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం ఎంపీపీ లతానరేందర్‌రెడ్డి ప్రారంభించారు. కంటి వెలుగు కేంద్రాన్ని డిప్యూటీ డీఎం అండ్‌హెచ్‌వో శ్రీనివాస్ పరిశీలించారు.

మిరుదొడ్డి(దుబ్బాక): మండల కేంద్రమైన మిరుదొడ్డి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ఎంపీపీ గజ్జెల సాయిలు ప్రారంభించారు.

సద్వినియోగం చేసుకోవాలి

బెజ్జంకి(సిద్దిపేట): బెజ్జంకిలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల, జెడ్పీటీసీ కనగండ్ల కవిత, తహసీల్దార్ విజయప్రకాష్, పాల్గొన్నారు.

చేర్యాల(సిద్దిపేట): పట్టణ కేంద్రంలోని కురుమవాడలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణిశ్రీధర్‌రెడ్డి, వైస్‌చైర్మన్ రాజీవ్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో కమిషనర్ రాజేంద్రకుమార్, కౌన్సిలర్ నరేందర్, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

దుబ్బాక: రాయపోల్, దౌల్తాబాద్ మండల కేంద్రాల్లో దౌల్తాబాద్ ఎంపీపీ గంగధారి సంధ్య, జెడ్పీటీసీ రణం జ్యోతి, రాయపోల్ ఎంపీపీ అనిత, జెడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అక్కన్నపేట(హుస్నాబాద్): అక్కన్నపేట, రామవరం గ్రామాల్లో జెడ్పీటీసీ భూక్య మంగ, డీపీఓ దేవికీ దేవితో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు.



సిద్దిపేటజోన్: శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్

జగదేవ్‌పూర్(గజ్వేల్): మండలంలోని ఇటిక్యాల, అనంతసాగర్ గ్రామాల్లో జిల్లా సంక్షేమ అధికారి సరోజ, గడా అధికారి ముత్యంరెడ్డిలు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ పాండుగౌడ్, జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నంగునూరు(సిద్దిపేట): మండలంలోని అంక్షాపూర్, ఖానాపూర్ గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు. డీపీఓ దేవికీదేవి, ప్రోగ్రామింగ్ అధికారి అజీమొద్దీన్ శిబిరాన్ని సందర్శించి సూచనలు చేశారు.

మద్దూరు(హుస్నాబాద్): మండల కేంద్రంలో పాటు లద్నూరులోని కంటి వెలుగు శిబిరాలను ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ప్రారంభించి లద్నూరులోని శిబిరంలో పరీక్షలు చేయించుకున్నారు.

ములుగు(గజ్వేల్): మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్, జెడ్పీటీసీ జయమ్మలు ప్రారంభించారు.

సిద్దిపేటఅర్బన్: సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లిలో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి, మంత్రి ఓఎస్‌డీ బాలరాజుతో కలిసి ప్రారంభించారు.

కొండపాక(గజ్వేల్): కొండపాక, కుకునూరుపల్లిలో కంటి వెలుగు శిబిరాలను కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ పరిశీలించారు. ఆయన వెంట జిల్లా వైద్యాధికారి కాశీనాథ్ తదితరులు ఉన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

చిన్నకోడూరు(సిద్దిపేట): అంధత్వాన్ని రూపుమాపడమే కంటి వెలుగు లక్ష్యమని దేశంలో ఇటువంటి కార్యక్రమం ఎక్కడాలేదని జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఇబ్రహీంనగర్, చంద్లాపూర్ గ్రామాల్లో జిల్లా అదనపు కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్‌తో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ రమేశ్, ఎంపీపీ మాణిక్యరెడ్డి, ఉపాధ్యక్షుడు పాపయ్య, పీఏసీఎస్ చైర్మన్ కనకరాజు, సర్పంచ్‌లు సుభాష్, చంద్రకళ రవి, ఎంపీటీసీ సభ్యులు దుర్గారెడ్డి, జ్యోతి, ఎంపీడీఓ శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

హుస్నాబాద్: హుస్నాబాద్ పట్టణంలోని 1, 11వ వార్డుల్లో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ ప్రారంభిచారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత, వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, మున్సిపల్ చైర్‌పర్సన్ రాజమల్లయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వర్గల్(గజ్వేల్): మండలంలోని అంబర్‌పేటలో కంటివెలుగు శిబిరాన్ని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి సందర్శించి కార్యక్రమ నిర్వహణ తీరు పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్డీఓ విజయేందర్‌రెడ్డి, ఏసీపీ రమేష్, డీఏఓ శివప్రసాద్, ఎంపీపీ లతరమేశ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకరూరల్: మండలంలోని అప్పనపల్లి, ఆకారం గ్రామాల్లో ఎమ్మెల్యే రఘునందన్‌రావు, ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్ కంటి వెలుగు శిబిరాలను ప్రారంభించారు.



చిన్నకోడూరు(సిద్దిపేట): ఇబ్రహీంనగర్‌లో పరీక్షలపై ఆరా తీస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్



వర్గల్(గజ్వేల్): శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, తదితరులు



హుస్నాబాద్: కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్



దుబ్బాకరూరల్: కంటి పరీక్ష కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



దుబ్బాకటౌన్: శిబిరాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత



మద్దూరు(హుస్నాబాద్): పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి



దుబ్బాకరూరల్: శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

రాష్ట్ర అభివృద్ధిలో గ్రామాలే పట్టుకొమ్మలు



మాట్లాడుతున్న శ్రీనివాస్, తదితరులు

గజ్వేల్‌రూరల్: రాష్ట్ర అభివృద్ధిలో గ్రామాలే పట్టుకొమ్మలని గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. గజ్వేల్ మండలంలోని గ్రామ పంచాయతీలకు రూ.2.35కోట్ల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులను మంజూరు చేయడం పట్ల గురువారం అహ్మదీపూర్‌లో ఎంపీపీ దాసరి అమరావతి, జెడ్పీటీసీ మల్లేశం, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు చంద్రమోహన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బెండ మధులతో కలిసి ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి సీఎం కేసీఆర్ కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. పల్లె ప్రగతి, హరితహారం వంటి కార్యక్రమాలను చేపట్టి గ్రామాలను ఆదర్శంగా నిలుపుతూ అభివృద్ధి పనులకు నిధులను విడుదల చేస్తున్న సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, వైస్ ఎంపీపీ కృష్ణాగౌడ్, సర్పంచ్ నవీన, ఎంపీటీసీ ఆనందం, నాయకులు మధుసూదన్‌రెడ్డి, రమేశ్‌గౌడ్, అహ్మద్, నిజామొద్దీన్‌లు పాల్గొన్నారు.

పెరటి కోళ్ల పెంపకంతో ఆదాయం



మహిళలకు కోడి పిల్లలను అందిస్తున్న బాల వికాస ప్రతినిధులు

హుస్నాబాద్‌రూరల్: గ్రామీణ మహిళలు పెరటి కోళ్ల పెంపకంతో ఆదాయం పొందవచ్చని బాల వికాస వాటర్ ఫెడరేషన్ సభ్యులు చందు అన్నారు. గురువారం తోటపల్లి గ్రామంలో బాల వికాస సభ్యులకు స్వయం ఉపాధి పొందుటకు పెరటి కోళ్లను అందించారు. మన నిత్యం వ్యవసాయ పనులు చేసుకొని ఇంటి వద్ద ఉన్న సమయంలో కోళ్ల పెంపకం చూసుకుంటే అదనపు ఆదాయం సమకూరుతుందన్నారు. మహిళలకు ఇంటి దగ్గర ఉండి ఉపాధి పొందే మంచి అవకాశం పెరటి కోళ్ల పెంపకమని చెప్పారు. సమాజంలో వస్తున్న మార్పులకు అనుగునంగా ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థిక అభివృద్ధి సాధించి పురుషులకు సమానంగా మహిళలు ఆర్థికంగా నిలబడాలన్నారు. కార్యక్రమంలో బాల వికాస ప్రతినిధులు జ్యోతి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

సమ్మక్క, సారలమ్మకు పూజలు



అమ్మవార్లకు పూజలు చేస్తున్న నాయకులు

చేర్యాల(సిద్దిపేట): ఖమ్మంలో నిర్వహించిన బీఆర్‌ఎస్ సభ విజయవంతం అయిన సందర్భంగా గురువారం ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ముస్త్యాల బాల్‌నర్సయ్య ఆధ్వర్యంలో పలువురు బీఆర్‌ఎస్ నాయకులు మేడారం సమ్మక్క, సారలమ్మలను దర్శించుకున్నారు. మొక్కులు చెల్లించుకున్న అనంతరం వారు మాట్లాడుతూ.. ఇదే జోష్‌తో రాబోయే ఎన్నికల్లో దేశంలో బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా ఆశీర్వదించాలని అమ్మవార్లను కోరినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అన్ని సంక్షేమ పథకాలు దేశమంతా అమలు చేయాలన్న సీఎం కేసీఆర్ సంకల్పాన్ని నెరవేర్చే బలాన్ని ఇవ్వాలని కోరామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి, వైస్ ఎంపీపీ తాండ్ర నవీన్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బాల్‌రాజు, బీఆర్‌ఎస్ యూత్ నాలుగు మండలాల ఇన్‌చార్జి శివగారి అంజయ్య, మల్లన్న ఆలయ డైరెక్టర్లు కొంగరి గిరిధర్, సూటిపల్లి బుచ్చిరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ కమలాకర్, నాయకులు వడ్లకొండ శ్రీనివాస్, యాట భిక్షపతి, శ్రీనివాస్‌రెడ్డి, చుక్కారెడ్డి, రాజేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఏబీపీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు మన్నె కుమార్ అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఉమ్మడి మెదక్ జిల్లా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మన్నె కుమార్ మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలన్నారు. లేనిపక్షంలో ఏబీపీఎస్‌యూ ఆధ్వర్యంలో ప్రగతిభవన్‌ను ముట్టడిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఒగ్గు రమేశ్, కొండ ప్రశాంత్, సాయికుమార్, శివ, రవికృష్ణ, ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

దుబ్బాక: సీఎం కేసీఆర్ సేవలు దేశానికి ఎంతో అవసరమని దౌల్తాబాద్ ఎంపీపీ గంగాధరి సంధ్య, జెడ్పీటీసీ రణం జ్యోతి అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండల పరిధిలోని ఇందూప్రియాల్ గ్రామంలో బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి సహకారంతో దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందని కొనియాడారు. దేశంలో బీఆర్‌ఎస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి పార్టీ బలోపేతానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రణం శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ శ్యామల, ఎంపీటీసీ వీరమ్మ మల్లేశం, కోఆప్షన్ సభ్యుడు రహీమొద్దీన్, నాయకులు తదితరులున్నారు.

కూడవెల్లి ఆలయ ఈఓపై ఆగ్రహం

దుబ్బాకరూరల్: కూడవెల్లి జాతర 21 నుంచి ఉన్నందున ఆలయంలో ఏర్పాట్లు చేయకపోవడంతో ఆలయ ఈఓ విశ్వనాథశర్మపై ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతరకు ఒక్కరోజు సమయం ఉన్నందున ఏర్పాట్లు ఎందుకు చేయలేదని ఈఓను ప్రశ్నించారు. సక్రమంగా పని చేయకపోతే ఇక్కడ నుంచి వెళ్లిపోవాలని మండిపడ్డారు. ఇంతవరకు ఆలయానికి రంగులు, విద్యుత్ దీపాలు ఎందుకు ఏర్పాటు చేయలేదన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేయకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. భక్తులకు అసౌకర్యం కలిగిన ఆలయ సిబ్బందిదే బాధ్యతన్నారు. భక్తులకు అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు.

హామీలను నెరవేర్చాలి



నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

కొమురవెల్లి(సిద్దిపేట): మండలంలోని గౌరాయపల్లిలో గత సర్పంచ్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని గ్రామస్తులు చేస్తున్న నిరసన గురువారం 2వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు రోడ్డుపై వంటావార్పు నిర్వహించారు. ఈ విషయమై సర్పంచ్ సద్ది కృష్ణారెడ్డిని వివరణ కోరగా ఎన్నికల సమయంలో గ్రామానికి రెండు ఎకరాల భూమి ఇస్తానని వాగ్దానం చేసి రెండు ఎకరాల భూమిని వ్యవసాయ మార్కెట్‌కు ఇచ్చానని, అదే స్థలంలో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తుందని, త్వరలోనే గ్రామ పంచాయతీ పేరు మీద రిజిస్ట్రేషన్ చేసి గ్రామస్తులకు అప్పగిస్తానని తెలిపారు.

సేవలు గుర్తింపునిస్తాయి



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న అధికారులు

జగదేవ్‌పూర్(గజ్వేల్): ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమని వారు చేసిన సేవలే చిరస్థాయిగా నిలిచిపోతాయని సీడీపీఓ వెంకటరాజమ్మ అన్నారు. గురువారం జగదేవ్‌పూర్ మండలానికి చెందిన ముగ్గురు అంగన్‌వాడీ టీచర్లు సులోచన, రాజమణి, పద్మ స్వచ్ఛంద విరమణ తీసుకోవడంతో వారికి సన్మాన సభ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి చెప్పారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు భవాని, రజిత పాల్గొన్నారు.

విద్య, మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం

మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత




భూమిపూజ చేస్తున్న చైర్‌పర్సన్ వనిత, తదితరులు

దుబ్బాక: విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు మౌలిక సౌకర్యాల కల్పనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితాభూంరెడ్డి అన్నారు. గురువారం దుబ్బాక పట్టణంలోని 14వ వార్డులో ప్రాథమిక పాఠశాలలో రూ.44 లక్షలతో చేపడుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు వార్డు కౌన్సిలర్ ఆస యాదగిరితో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యా, వైద్యం వంటి పలు ఉచిత సంక్షేమ పథకాలతో దేశంలోనే నంబర్ వన్‌గా దూసుకుపోతుందని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గణేష్‌రెడ్డి, పాఠశాల హెచ్‌ఎం వేణుగోపాలచారి, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

పనులు వేగవంతం చేయాలి

డీఆర్‌డీఏ పీడీ గోపాల్‌రావు



కుంట పనులు పరిశీలిస్తున్న పీడీ

చిన్నకోడూరు(సిద్దిపేట): వాటర్ షెడ్ పథకం ద్వారా గ్రామంలో చేపడుతున్న పనులు వేగవంతంగా పూర్తి చేయాలని డీఆర్‌డీఏ పీడీ గోపాల్‌రావు సూచించారు. గురువారం మండల పరిధిలోని చౌడారంలో వాటర్ షెడ్ ద్వారా చేపడుతున్న చెక్ డ్యామ్ నిర్మాణాలను, కుంటల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాటర్ షెడ్ పథకం ద్వారా గ్రామంలో రాతి కట్టడాలు, నీటి గుంతలు, చెక్‌డ్యామ్‌లు, రైతులకు ఉపయోగపడే పనులతో పాటు గ్రామాభివృద్ధికి అవసరమయ్యే పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ప్రజలు సహకరిస్తే గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో వాటర్ షెడ్ అధికారి నూరొద్దిన్, సర్పంచ్ పెంద్యాల అనిత బాలయ్య, వార్డుసభ్యులు, వాటర్ షెడ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం కావాలి

గజ్వేల్‌రూరల్: విద్యార్థులు పరీక్షలపై ఆందోళన చెందకుండా ప్రణాళికాబద్ధంగా చదివి సన్నద్ధం కావాలని శ్రీసత్యసాయి సేవాసమితి సభ్యులు కేవీఎస్ సాయికుమార్ సూచించారు. గజ్వేల్ పట్టణంలోని బాలుర ఎడ్యుకేషన్ హబ్‌లోగల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం శ్రీసత్యసాయి సేవా సమితి గజ్వేల్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు లక్ష్యసాధన-జీవిత విజయం అనే అంశంపై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. అధ్యాపకులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వింటూ ముఖ్యమైన అంశాలను ప్రతిరోజు చదువుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి గజ్వేల్ కన్వీనర్ వెంకన్న, బాలవికాస కోఆర్డినేటర్ లావణ్య, కళాశాల ప్రిన్సిపాల్ వాసవి, అధ్యాపకులు పాల్గొన్నారు.